

వివరాలు మెయిన్‌లో

ఐదు కిలోల గంజాయి పట్టివేత

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 02 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 06

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా..

## కార్పొరేట్లకు వరం

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండ:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026/27 వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, ఇది పూర్తిగా నిరాశజనకమని ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం విమర్శిం చారు.రాష్ట్రం నుండి కేంద్రానికి వేల కోట్ల రూపాయల పన్నులు వెళ్తున్నప్పటికీ, తిరిగి నిధులు కేటా యించడంలో కేంద్రం మరోసారి తెలం గాణ పట్ల వివక్ష చూపిందని ఆయన మండిపడ్డారు .విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వ చిత్త శుద్ధిలేమికి నిదర్శనమని అన్నారు.బడ్జెట్‌పై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత దేశంలో,రైతుల సంక్షేమాన్ని కేంద్రం గాలికి వదిలే సింది.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)చట్టంపై ఎలాంటి ప్రక టన చేయకపోవడం దారుణం.ఎరు వుల సబ్సిడీలలో కోత విధించడం నల్లగొండ వంటి వ్యవసాయ ఆధా రిత జిల్లాల రైతులపై పెనుభారం మోపుతు రైతులకు నిరాశ చేసింద న్నారు.చేనేత రంగానికి తీవ్ర అన్యాయం పోచంపల్లి, నారాయణ పూర్,పుట్టపాక వంటి ప్రాంతాల్లోని చేనేత కార్మికులు ఎప్పటినుండో కోరుతున్న ట్లుగా,చేనేత ఉత్పత్తులపై జీఎస్‌టి ని ఎత్తివేయకపో వడం శోచనీయం.ముడి సరుకుల ధరలు పెరిగి నేత న్నలు ఇబ్బంది పడుతుంటే,బడ్జెట్‌లో వారికి ఎలాంటి ఊరట కల్పించలేదు.

ఫ్లోరోసిస్,స్థానిక అంశాలపై పూరితిగా విస్మరణ చేసింది నల్లగొండ జిల్లా ఫ్లోరోసిస్ బాధితుల పునరావా సానికి లేదా ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం విచారకరం. అలాగే రీజినల్ రింగ్ రోడ్ (త్రిబల్‌ఆర్) భూసేకరణకు సంబంధించి కేంద్ర వాటా నిధులపై స్పష్టత లేదు. పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాక పోవడం వల్ల నిత్యావసర ధరలు సామాన్యుడికి అందు బాటులో లేకుండా పోతున్నాయి. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే, యువతకు ఉపాధి కల్పించే నిర్దిష్ట ప్రణా ళికలేవీ ఈ బడ్జెట్‌లో లేవు.చివరగా ఈబడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప,సామాన్య ప్రజలకు, రైతులకు, కార్మికులకు ఒరిగేదేమీ లేదని,ఇది పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు.రాష్ట్ర హక్కుల సాధన కోసం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పుతామని హెచ్చరించారు.

# గెలిచి రండి..అభివృద్ధి నాకు వదిలివేయండి

## మీరు గెలిస్తేనే నేను గెలిచినట్టు :మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ:** పేద ప్రజలకు మేలు చేయడం కోసమే మీరు కార్పొరేటర్లుగా ఎన్నిక కావాలని ఖచ్చితంగా అన్ని స్థానాల్లో విజయం సాధిస్తాం అని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం వ్యక్తం చేశారు. మీరు గెలిచి రండి అభివృద్ధి నాకు వదిలివేయండి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగి ఎన్ని నిధులు అయినా తెస్తా మీరు గెలిస్తే,నేను గెలిచి నట్టే,మీ గెలుపు,నాగెలుపు,పేద వాళ్ల గెలుపు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. నల్ల గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులకు జూమ్ యాప్‌లో దిశానిర్దేశం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీలో 48కి 48 మంది కార్పొరేటర్లు గెలవా లని సీట్ల కేటాయింపులో సామాజిక వర్గాల వారిగా సమన్యాయం చేసామన్నారు. బీసీలకు 70శాతం సీట్లు కేటాయించాని టికెట్ కేటాయింపులో నల్లగొండ రాష్ట్రానికి ఆదర్శగా ఉన్నదని అన్ని వర్గాల వారిని కలుపుకొని పోవాలన్నారు. 30ఏళ్లుగా నాప్రజలకు నేనేంటో తెలుసు అని నల్లగొండ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాం అన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలి పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు,సిపిఐ నల్ల గొండ పట్టణ కమిటీ సమావేశం జిల్లా పార్టీ కార్యాల యంలో ఆదివారం జరిగింది.సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లింకంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ నూతనంగా నూతనంగా ఏర్పడిన నల్లగొండ కార్పొరేషన్కు ఈనెల 11న తేది న జరిగితున్న ఎన్నికల నేపథ్యంలో సిపిఐ పార్టీకి ఒక్క కోఆప్షన్ పదవి ఇవ్వడా నికి కాంగ్రెస్ పార్టీ ఒప్పందం చేసుకోవడం జరిగింద న్నారు.కార్పొరేషన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని తెలి పారు.నల్లగొండ మరింత అభివృద్ధి చెందెందుకు అధి కార పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించా లని కోరారు.సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరా స్వామి,పట్టణ కార్యదర్శి కెఎస్ రెడ్డి,సహాయ కార్యదర్శి వి.లెనిన్,పట్టణ కమిటీ సభ్యులు ఎస్‌కె మదర్,ముండ్ల ముత్యాలు,యూసుఫ్,వెంకట్ రావు,రెవెల్లి యాదయ్య,ఐతరాజు శంకర్,దోటి పండరి,గుండె రవి,సుజాత,విజయ,ధనలక్ష్మి,చింత ధనలక్ష్మి, వీరయ్య తదితరులు ఉన్నారు.

# నేడు కామ్రేడ్ గుంటకండ్ల శతజయంతి ఉత్సవం

**ప్రజాపక్షం/తుంగతుర్తి (నాగారం) :** స్వాతంత్ర సమరయో ధులు, నాగారం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ సిపిఐ నాయ కులు కామ్రేడ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి శతజయంతి ఉత్సవం నేడు (సోమవారం) నాగారం బంగ్లాలోని పిచ్చిరెడ్డి స్మారక స్థూపం వద్ద సామాజిక తెలంగాణ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తు న్నట్లు ఆ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దొంగరి వెంకటరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నందూరి కరుణకుమారితో పాటు సిపిఐ జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 3.00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారం భమవుతాయని, 3.30 నిమిషాలకు పార్టీ జెండా ఆవిష్కరణ, 4.00 గంటలకు కేక్ కటింగ్, సాయంత్రం 5.00 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని పేర్కొన్నారు. దీనికి సిపిఐ శ్రేణులు, పిచ్చిరెడ్డి అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని కోరారు.

# సాగర్‌లో వాడుతున్న 'కమలం'!

## పార్టీకి కరువైన నాయకత్వం...

## పట్టించుకునే దిక్కు లేక కార్యకర్తల మనోవేదన...

## సాగర్ పై దృష్టి సారించని జిల్లా బిజెపి నాయకత్వం...

**ప్రజాపక్షం/ హాలియా:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కమలం పార్టీకి నీరు పోసే దిక్కు లేక వాడిపోయే పరిస్థితికి చేరువైంది. ఈ నియోజకవర్గంలో కమలం పార్టీ నానాటికి వాడిపోతున్నా జిల్లా నాయకత్వం ఇటు వైపు కూడా చూసే పరిస్థితి లేకుండా పోయింది.ఈ నియోజకవర్గంలో పార్టీని నడిపే నాయ కుడే కరువైపోయాడు...క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యక ర్తలు ఉన్నా వారిని చేరదీసే నాయకుడే లేకపోవడం గమనార్హం. గతంలో బిజెపి నుంచి సాగర్‌లో పోటీ చేసిన కంకణాల శ్రీధర్ రెడ్డి ఆయన భార్య కంకణాల నివే దిత ప్రస్తుతం పార్టీలో ఇక్కడ క్రియాశీలకంగా వ్యవహరించకపోవడంతో పార్టీ డీలాపడిందని పలువురు కార్యకర్తలు బహిరంగంగా చెబుతున్నారు.వీరి తర్వాత గత ఉప ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన డాక్టర్ రవికుమార్ కూడా పార్టీలో క్రియాశీలకంగా పనిచేయకపోవడంతో పార్టీ మరింత దీనావస్థకు చేరింది. మండలాలకు పార్టీ అధ్యక్షులు ఉన్న వారికి దిశా నిర్దేశం చేసే ఆదినాయత్వం లేకపోవడంతో బిజెపి మరింత బలహీన పడిందనే చెప్పాలి. మొన్నటి వరకు పార్టీలో ఉన్న రిక్కల ఇంద్రసేనారెడ్డి కూడా ప్రస్తుతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవ డంతో కొద్దో గొప్పో ఉన్న నాయకత్వం కూడా దూరం కావడం పార్టీ నాయకుల్ని కలవరపరుస్తుంది. అయితే పార్టీకి ఇక్కడ పూర్తిస్థాయిలో పనిచేసే ఆది నాయ కుడు లేకపోవడం మరింత పార్టీ బలహీనపడడానికి కారణం అవుతుంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత పార్టీ మరింత క్షీణించిందని చెప్పడానికి ప్రస్తుతం నియోజకవర్గం లో బిజెపి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టక పోయిన తీరే అందుకు నిదర్శనం. హాలియా మున్సిపాలిటీకి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో పోటీ చేసేందుకు ఇక్కడి బిజెపి నుంచి పెద్ద నాయకుడు ఎవరు ముందుకు రాకపోవడం గమనించదగ్గ విషయం. దీంతో ఇక్కడున్న పార్టీ నాయకులు ఉన్నవారితోనే నామినేషన్లు వేయించారు. ప్రస్తుతం యువత ఎక్కువ మంది బిజెపి వైపు అడుగులు వేస్తున్నా వారిని చేరదీసే నాయకుడు లేకపోవడమే ఇక్కడ బిజెపి దెబ్బతినడానికి కారణమని పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. అందువలన రానున్న మూడు సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయగల నాయకుడిని బిజెపి ఏర్పాటు చేసినట్లయితే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని పలువురు పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## మానవతావాదుల జీవితాల ఆదర్శమే సమాజ సేవకు శ్రీకారం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మానవతావాదుల జీవితాలను ఆదర్శంగా తీసుకోని సమాజసేవకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఫెయిత్ బంజారా ఆశ్రమ వ్యవస్థాపకులు, సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ అన్నారు. విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం 34 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు చేసి పేదలకు అన్నదానం, దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తనవంతు బాధ్యతగా వారికి చేయూతనందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, సభ్యులు పాల్గొన్నారు.

## రెండు గంటలపాటు నిలిచిన గూడ్స్ ట్రైన్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సాంకేతిక కారణంగా గూడ్స్ ట్రైన్ రెండు గంటల పాటు నిలిచిపోవడంతో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేరా వాహనాలు, ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయిన సంఘటన ఆదివారం పట్టణంలోని ఎఫ్‌సీఐ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద మిర్యాలగూడ పట్టణం వైపు కిలోమీటర్, నాగార్జునసాగర్ రహదారి వైపు కిలోమీటర్ మేరా నిలిచిపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో నాగార్జునసాగర్, దేవరకొండ, జడ్చర్ల వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు, సాంకేతిక సిబ్బంది అక్కడికి చేరుకోని సాంకేతిక లోపాన్ని సరిచేసి గూడ్స్ రైలును వెనక్కి పంపినట్లు సిబ్బంది తెలిపారు.

## తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా కీతవారిగూడెం గ్రామానికి చెందిన పొలంపల్లి ఆనందబాబును, ప్రధాన కార్యదర్శిగా పొనుగోడు గ్రామానికి చెందిన చామకూరి అంజయ్య, ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుండాల మల్లేష్‌గౌడ్ లను ఆదివారం నియోజకవర్గ అధ్యక్షులు జెనిగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు రాంబాబుగౌడ్, సర్పంచ్ బొల్లెపల్లి రామనాధం, చెన్నగాని పురుషోత్తం, నర్సింగ్ రవి, గుండు సైదులు, గుండు రమేష్‌గౌడ్, కొండా వీరబాబు, దొంతగాని అంజయ్య, అమరగాని లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## రూ.10లక్షల విరాళం

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని గోపతండ గ్రామంలో వెలిసిన శ్రీరామచంద్ర స్వామి దేవాలయానికి రూ.10లక్షలు విరాళంగా గ్రామ సర్పంచ్ భూక్యా బిక్కు నాయక్ ఆదివారం గ్రామ పెద్దలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి బాటలు వేసే లక్ష్యంతో గ్రామంలో ప్రతి పనిని గ్రామ పెద్దలు, మాజీ ఎంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి సహకారంతో ఇరు పక్షాల నాయకులతో సమన్వయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, వీధి దీపాల సమస్య లేకుండా చేస్తాననిచెప్పారు.శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను కలిసిన రేవెల్లి సర్పంచ్



**ప్రజాపక్షం/నాంపల్లి:** ఇటివల గెలుపొందిన రేవెల్లి గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను నాగమణి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రేవెల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్సీకి విన్నవించారు.గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా పాటుపడతామని ఎమ్మెల్సీ హామీ ఇచారు.గామాభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొన్ రెడ్డి యాదయ్య,మద్ది సత్తయ్య,గంగాలి సత్యం లుఉన్నారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కర్ల రాజేష్ మృతికి కారుకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం జమ్మిగడ్డలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటంలో భాగంగా ఈనెల 5న సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి వాణిజ్య భవన్ వరకు కొనసాగించే దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని 4 నియోజక వర్గాలు, 23 మండలాల నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చి దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇంజం వెంకటస్వామి మాదిగ, బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ, చిన శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌సిసి పరీక్ష



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పట్టణంలోని శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 31వ బెటాలియన్ సుబేదార్ మేజర్ ఎం మాధవరావు ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థుల ఏ సర్టిఫికెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు తెలిపారు. ఆదివారం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఎన్‌సిసి, ఏ సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్యలో వెయిటెజ్ ఉంటుందని, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ పరీక్షలలో బోనస్ మార్కులు ఉంటాయన్నారు. మొత్తం 188 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎన్‌సిసితో విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుందని అన్నారు. ఆఫీసర్లు నాయక్ సుబేదార్ చంద్రవీర్, గుండగాని రాజయ్య, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో కొలువై ఉన్న చారిత్రాత్మక శ్రీ రుక్మిణి సత్యబామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభించి తోరణ అలంకరణ శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, నవగ్రహ హోమం, సుదర్శన హోమం అంత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికం వేణు, ఉపసర్పంచ్ జోగు అరవింద్‌రెడ్డి, కటికం రమేష్, అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, ఎల్లావుల పిచ్చయ్య, కందిబండ చిన రామయ్య, రామదాసు, శ్రీవాణి స్కూల్ కొణతం సీతారాంరెడ్డి, కందిబండ నాగేశ్వరరావు, అలుగుబెల్లి దేవిరెడ్డి, బెల్త్ సుధాకర్, లింగారెడ్డి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేరు బోర్డు కార్డులు అందించాలి

**ప్రజాపక్షం/పాలకవీడు:** భవన నిర్మాణ కార్మికులకు వేల్ఫేర్ బోర్డు కార్డులు అందించి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, కార్మిక సంఘాల ప్రతినిధులతొ వేల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటి నయమించాలని భవన నిర్మాణ మండల ప్రధాన కార్యదర్శి రూపావత్ ఏడుకొండలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని మిగడంపహడ్ తండాలో భవన నిర్మాణ, సిఐటియు అనుబంధ సంఘాల కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, శంకర్, అన్నారావు, గోపాల్, బాలునాయక్, రుతమ్మన పార్వతి పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి

**ప్రజాపక్షం/చండూరు:** ఆశీర్వదించి గెలిపించండి 3వ వార్డు అభివృద్ధి ,సంక్షేమం కోసం కృషి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి సామ సుజాత యాదవరెడ్డి అన్నారు. ఆదివారం 3వ వార్డులో అభ్యర్థి సామ సుజాత యాదవరెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సామ యాదవరెడ్డి, చొప్పరి దశరథ , చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశం , కళ్లెం మహేందర్‌రెడ్డి, కారింగు సాయికుమార్‌పాల్గొన్నారు.





## అంబటి వ్యాఖ్యలపై ఖండన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు చెప్పారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పిన మార్పు రాలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ఊరుకోబమని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ కన్వీనర్ వడ్డె శ్రీనివాస్, నాయకులు నసీరొద్దిన్ బాబా, ఏచూరి అనంతరాములు, గోపాలకృష్ణ, నాగేందర్, సత్యనారాయణ, శంకర్‌రావు, కాంతాచారి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని చారిత్రాక ప్రసిద్ది గాంచిన శ్రీ ఫణిగిరి గుట్ట రామస్వామి దేవాలయం జాతర ఏర్పాట్లను సిఐ చరమందరాజు అదేశాల మేరకు పరిశీలించినట్లు ఎస్ఐ బండి మోహన్ తెలిపారు. మాఘశుద్ధ పౌర్ణమిని పురష్కరించుకుని జనవరి 31నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వైభవంగా సాగే ఈ ఉత్సవాల్లో శాంతిభద్రతల నడుమ పోలీసుల పర్యవేక్షణలో జాతర సాగుతుందని ఎస్ఐ బండి మోహన్ తెలిపారు. అంసాఘిక శక్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. జాతరలో ఎటువంటి అటంకాలు కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భద్రత ఏర్పాట్లను దేవాలయ శాఖ ఈవో కొండారెడ్డి పలు సూచనలు అందించారు.

## చెత్తాచెదారం తొలగింపు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మురికి నీటి కాలువలో చెత్తాచెదారంతో నిండిపోయి పూర్తిగా కాల్వ మురికి నీటిమయం అవడంతో జాజిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి పూడకపోయిన కాల్వను శుభ్రం చేయించారు. గత రెండు సంవత్సరాలుగా తమ ఎస్‌సి కాలనీని ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ దుర్వాసన, దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు సర్పంచుకు తెలుపగా సర్పంచ్ వెంటనే స్పందించి పారిశుధ్య సిబ్బందితో కలిసి ఆదివారం 11వ వార్డులో మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు బొల్లం సైదులు, నోముల స్వాతి నరేష్, గ్రామస్తులు ఉన్నారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 12న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిర భవన్‌లో ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, సిఐటియు, టిఎన్‌టియుసి, బిఆర్ఎస్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిట్యాల అమరనాథ్‌రెడ్డి, జడశ్రీనివాస్, శీతల రోషపతి, మేళ్లచెర్వు ముక్కంటి రాజు, సావిత్రి, జానయ్య, వీరబాబు, వెంకన్న, రవీందర్, రామ్మూర్తి, మల్లయ్య, పద్మ, నాగేశ్వరావు, పర్వతాలు, అంజయ్య, చలవాది సైదులు పాల్గొన్నారు.



## సుజాతను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని కేతపల్లి గ్రామంలో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తూ ఒక అమాయకురాలైన తల్లి బిడ్డలపై పెట్రోల్ పోసి నిప్పంటించడాన్ని అఖిలభారత మహాసభల యాదవుల సంఘం అధ్యక్షుడు అబ్బనబోయిన ఏడుకొండలు యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఇంతటి దారుణానికి పాల్పడిన నిందితురాలు మీసాల సుజాతను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివారం మమత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంఘటనను పలుపడిన దోషికి చట్టపరమైన తగిన శిక్ష విధించేలా చూడాలని కోరారు. మృతురాలు మమత పెద్ద కుమారుడిని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలిపారు.

## 12న దేశవ్యాప్త సమ్మె

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఈనెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్కె యాకుబ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం కార్మిక వర్గానికి మేలు చేయకపోగా కార్మికుల హక్కులను లాక్కుందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని దేశ వ్యాప్తంగా 3600 కంపెనీలను మూసివేయడంతో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి దీన స్థితిలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, కరుణాకర్, తిరపమ్మ, రేణుక, సైదులు, శ్రీను, బషీర, అనిత, సుజాత, సాయమ్మ, పద్మ, దుర్గ, లక్ష్మి, సైదమ్మ, కోటమ్మ పాల్గొన్నారు.

## అలసత్వం వహించొద్దు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మున్సిపల్ ఎన్నికల విధుల నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహించరాదని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పురపాలక సంఘంలో 1నుండి 28 వార్డులకు నిర్వహిస్తున్న 2వ సాధారణ ఎన్నికలు 2026కు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణను పరిశీలించారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌ను తనిఖీ చేసి ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. 25 వార్డులో 1, 27 వార్డులో 1,2 నామినేషన్లు జనసేన ఉపసంహరించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అండగా ఉంటా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** 38వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి కౌన్సిలర్‌గా గెలిపిస్తే అందరికి అండగా ఉండి వార్డును అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వైఎల్ఎన్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన వార్డులో తన ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలు తనకు ఎన్నికల్లో పోటీచేసేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనను మరోమారు కౌన్సిలర్‌గా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి పాపయ్య గౌడ్, చీకూరి శ్రీను గౌడ్, ఆకుల యుగేందర్, అబ్దుల్ రహీం, దంతాల శ్రీను, శైలజ, సుజాత, లక్ష్మి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై ఐక్య పోరాటం




**ప్రజాపక్షం/కోదాడ:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలు ఏకమై ఉమ్మడి కార్యచరణతో పోరాడాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు) రాష్ట్ర అధ్యక్షులు సదానందగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడలోని జడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన సూర్యాపేటజిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, 398 టీచర్ల అప్రెంటీస్ పిరియడ్ ఇంక్రిమెంట్లను పదవి విరమణ సమయానికైనా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పిఆర్సి, హెల్త్‌కార్డులు, డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 5న దేశ రాజదాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలూరి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మగాని నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు నందిపాటి సైదులు, వివిధ మండలాల కార్యదర్శులు నర్సింహరావు, బిక్షం, పాడె సురేష్, ఖాసీం, శ్రీనివాస్, సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## నిమ్మకు నీరెత్తినట్టు అటవీశాఖ వ్యవహారం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలో అన్నిప్రాంతాల్లో పెద్ద పులి సంచరిస్తూ గత కొన్ని రోజులుగా పశువుల పైన దాడి చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని, మన జిల్లాలో ఉన్న అటవీ అధికారులు మాత్రం చోద్యం చూస్తు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని దత్తాయపల్లి మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ మండిపడ్డారు. మండలంలో రోజు ఒక గ్రామంలో పులి దాడి చేసి పశువులను చంపిందని చెపితే, ఉదయం వచ్చి ఆ పాదముద్రలు పులివె అని ధ్రువీకరిస్తున్నారు. కానీ దాన్ని పట్టుకోవడానికి మాత్రం పకడ్బందీ ప్రణాళికలు చేయడం లేదని అన్నారు. రాత్రిపూట వేట ప్రారంభిస్తుందని, కొన్ని రోజులుగా పశువులతోనే ఆకలి సరిపుచ్చుతుంది. కానీ ఏదో ఒక రోజు ఊరి మీద, మనుషుల మీద దాడి చేసే అవకాశం కూడా ఉందని, అలాంటి పరిస్థితి వచ్చే దాకా చూడకూడదని అటవీ అధికారులు చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారులు, పోలీసులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పని చేస్తేనే ఈ పులిని పట్టుకునే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.

## సర్పంచ్‌లకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, మండలంలోని ప్రజలు నమ్మకంతో, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సర్పంచ్‌లు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలను పక్కన పెట్టి, అందరిని కలుపుకొని పోవాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు పాశం శివానంద్, కెతావత్ నరేందర్ నాయక్, రాంపల్లి కృష్ణ, భుక్య సునీత రమేష్ నాయక్, పన్నాల మల్లిఖార్జున్ రెడ్డి, చిన్నబత్తిని లూర్దియ్యా, కొలను రవికళ, పల్లెపాటి నాగరాణి, మమత, హేమలత, సురేష్, సువర్ణ, మానస, గీత తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూర్యాపేట జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి ఆకాంక్షించారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించి, ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. వసతిగృహాల్లో ఉంటూ చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని పిలుపునిచ్చారు. మ ండల విద్యాధికారి సలీంషరిఫ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు పదో తరగతి పునాది వంటిదనని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, వార్డెన్లు పద్మ, రుక్మిణి, వరప్రసాద్, హరికృష్ణ, బాల కృష్ణ, ప్రభాకర్, నాగరాజు, రమేష్, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాయకుంట పెల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామిని నెరవేర్చడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వంత నిధులతో మోటకొండూర్ సర్పంచ్ భూమండ్ల జేయమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు జూకంటి మధు ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జేయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో మోటకొండూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు బుగ్గ సిద్దులు, బుగ్గ నాగరాజు, సెక్రటరీ సంతోష్ పాల్గొన్నారు.



## భువనగిరి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా శివానంద్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్లు ప్రత్యేకంగా సమావేశమై సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిలతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా కూనూరు సర్పంచ్ పాశం శివానంద్, ఉపాధ్యక్షులుగా ఆకుతోటబావితండ సర్పంచ్ కెతావత్ నరేందర్ నాయక్, ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ రాంపల్లి కృష్ణ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రెడ్డి నాయక్ తండ సర్పంచ్ భుక్య సునీత రమేష్ నాయక్, పెంచికల్ పహాడ్ సర్పంచ్ పన్నాల మల్లిఖార్జున్ రెడ్డి, కార్యదర్శులుగా జమ్మాపురం సర్పంచ్ చిన్నబత్తిని లూర్దియ్యా, సహాయ కార్యదర్శులుగా రామచంద్రాపురం సర్పంచ్ కొలను రవికళ, కోశాధికారిగా అనంతారం సర్పంచ్ పల్లెపాటి నాగరాణి, కార్యవర్గ సభ్యులుగా సర్పంచ్లు మమత, హేమలత, సురేష్, సువర్ణ, మానస, గీతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గుర్రం సత్యనారాయణకు సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘ భవనంలో షోలాపూర్ మున్సిపాలిటీ కార్పోరేషన్ ఎన్నికల్లో గ్రామ పద్మశాలి గుర్రం సత్యనారాయణ 13వ వార్డు కార్పోరేటర్‌గా విజయం సాధించిన పల్లెర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పద్మశాలి కుల బంధువులు, బిజెపి గ్రామశాఖ నాయకులు, సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, గ్రామ ప్రముఖులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఏలూరి సుదర్శన్ పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యేకు నిరసన సెగ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు నిరసన సెగ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ నిరసిస్తూ మండల కేంద్రంలో మోత్కూరు భువనగిరి రహదారిపై బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అదే దారిలో మోత్కూర్ నుండి హైదరాబాద్ వెళుతున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌ను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాన్వాయ్ ముందు కూర్చొని నిరసన తెలిపారు. ఎమ్మెల్యేని అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి రెడ్డి, ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు పాల్గొన్నారు.

## సిట్ విచారణకు సహకరించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక తెలంగాణ ఆత్మగౌరన్ని దెబ్బతీసేలా సంఘవిద్రోహ శక్తులు, టెర్రరిస్టుల పేరుతో రాజ్యాంగాన్ని రక్షించే జడ్జిలు, లాయర్లు , రాజకీయ నాయకుల ఫోన్‌ల తోపాటు వేల ఫోన్లు ట్యాప్ చేసి తమ నాయకుడు ఏదో గొప్ప పని చేసినట్టు సిట్ విచారణకు హాజరైతుంటే బిఆర్ఎస్ నాయకులు నిరసనలు చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో శార్భనాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సైదాపురం సురేష్, నవీన్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలరామారం గ్రామ యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బొమ్మలరామారం గ్రామ యాదవ సంఘం అధ్యక్షులుగా రాసాల ప్రవీణ్ కుమార్ యాదవ్‌ను ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఆదివారం రోజున ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ముఖ్యరల మధు యాదవ్, ప్రధాన కార్యదర్శిగూదె యాదగిరి, కోశాధికారి నరిసింహ, కార్యదర్శి కర్నాం కంటి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సమ్మక్క సారక్క దేవాలయానికి విరాళం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని గాజుల మల్కాపురం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఆదివారం చివరి రోజు గ్రామానికి చెందిన బండి అనిల్ కుమార్, బండి గిరిధర్ రెడ్డి సహోదరులు రూ.35వేలను దేవాలయ కమిటి సభ్యులకు విరాళంగా అందించారు. గత నాలుగు రోజులుగా జాతరలో అమ్మవార్లకు భక్తులు భారీగా కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, దేవాలయ కమిటి చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/చింతపల్లి :** తాగి మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై రామ్మూర్తి హెచ్చరించారు. మండల పరిధిలోని చింతపల్లి, మాల్ వెంకటేశ్వర నగర్ లో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 15 మంది పై కేసులు నమోదు చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు బలిగొనొద్దని ఆయన హితువు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 డివిజన్‌లో జనసేన ప్రచారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 10వ డివిజన్ నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థి గాదరి లవకుమార్ ఆదివారం పట్టణంలోని చైతన్యపురి కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో స్థానికుడైననైన తనను ఆశీర్వదించి గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తనను గెలిపిస్తే 10వ డివిజన్‌లోని అన్ని కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు.



## దృశ్యానికి ప్రాణం ఫోటోగ్రాఫర్లకే సొంతం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**ప్రజాపక్షం/నకిరేకల్:** ప్రతి మనిషి జీవితంలోని మధుర క్షణాలను ఫ్రేమ్ కట్టి భద్రపరిచే ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు నిజమైన దృశ్య రూపశిల్పులని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ఆదివారం నకిరేకల్ పట్టణంలో ఉమ్మడి నకిరేకల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సొసైటీ నూతన కార్యవర్గప్రమాణ స్వీకారోత్సవంనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక చిన్న ఫోటో వెయ్యి మాటలకు సమానమని పేర్కొన్నారు.సమాజానికి దర్పణాలుగా నిలిచే ఫోటో గ్రాఫర్ల సేవలు అమూల్యమని,లోకం చూడని కోణాన్ని కెమెరా కంటితో చూపిస్తూ చరిత్రను భద్రపరిచే బాధ్యత వారిదేనన్నారు. సామాన్యుడి పెళ్లి నుంచి దేశ రాజకీయాల వరకూ ప్రతి ఘట్టం ఫోటో గ్రాఫర్ల చేతుల్లోనే నిలిచిపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కుంభం పవన్, కార్యదర్శి ఏపూరి సైదులు,ఉపాధ్యక్షుడు రాపాక రాజు,కోశాధికారి ఏపూరి రవి,సహాయక కార్యదర్శులు పొన్న సురేష్,మనోహర్, సునీల్,లింగయ్య, రంగు వీరు,కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుమలనాథ స్వామి కళ్యాణం



**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్ :** మండల పరిధిలోని తోటి పేట తండా కోనేరు పురం గ్రామ శివారులో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సంప్రదాయ బద్ధంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచరణాల మధ్యన నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ అల్లూరి పెద్ద వెంకటరెడ్డి దంపతులు ఆహ్వాన మేరకు శరత్ కుమార్ దంపతులు,రామావత్ దస్రు నాయక్ దంపతులు పట్టు వస్త్రలు సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల ఎద్దుల పోటీలను మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి పోటీలను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,పెరమల సైదులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు పెరుమాళ్ళ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మూడున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను సృజనశీలురుగా తయారు చేస్తూ,సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేస్తున్న పెరుమాళ్ళ ఆనంద్ అభినందనీయుడని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం చిన వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో సృజన సాహితీ ఆధ్వర్యంలో పెరుమాళ్ల ఆనంద్ అభినందన సంచిక ఆనంద గీతం ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో సాహిత్య వాతావరణం సజీవంగా ఉంచడంలో పెరుమాళ్ళ ఆనంద్ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో ఒక ఉపాధ్యాయుడిగా ఆనంద్ చేసిన కృషి ముందుతరాల ఉపాధ్యాయులకు ఆదర్శనీయమన్నారు.అభినందన సభ కార్యక్రమానికి డాక్టర్ సాగర్ల సత్తయ్య, గ్రంథావిష్కరణ కార్యక్రమానికి అధ్యక్షులుగా డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,మునాసు వెంకట్,డాక్టర్ వై వెంకటేశ్వర్లు,దేగల జనార్దన్,మేక నాగయ్య,భూతం ముత్యాలు ,పగిడిపాటి నరసింహ,మేరెడ్డి యాదగిరి రెడ్డి,పెద్దిరెడ్డి గణేష్,మునగాల సోమయ్య,శీలం భద్రయ్య,బండారు శంకర్,డాక్టర్ పొట్టబత్తుల రామకృష్ణ,డాక్టర్ పగడాల నాగేందర్,ఎన్వి రఘువీర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కమణీయం...రమణీయం.... వేణుగోపాలుడి కల్యాణం

**ప్రజాపక్షం/నార్కెట్ పల్లి :** నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని గోప్లాయిపల్లిలో గల శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవోపేతంగా జరుగుతున్నాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీవారిజాల వేణుగోపాలస్వామి రుక్మిణీ సత్యభామల కళ్యాణం కమనీయంగా సాగింది.వేలాది మంది భక్తుల కోలాహలం నడుమ స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఎదుర్కోలు అట్టహాసంగా నిర్వహించి అందంగా ముస్తాబు చేశారు.ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కల్యాణ మండపంలో ఉత్సవ మూర్తులకు కల్యాణ తంతును వేద పండితులు మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల మధ్య అంగరంగవైభవంగా, కన్నుల పండువగా జరిపించారు.నకిరేకల్ శాశనసభ్యులు వేముల వీరేశం దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రలు అందించారు. అనంతరం స్వామి, అమ్మ వార్లకు భక్తులు ఇంటి నుండి తెచ్చిన తలంబ్రాలు,పట్టు వస్త్రలు సమర్పించారు. స్వామి వారి కల్యాణ వేడుకను భక్తులు సౌలభ్యంగా తిలకించేందుకు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. భక్తులకు గుట్ట పై ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో ఈఓ వెంకట్ రెడ్డి,స్థానిక సర్పంచ్ మచ్చ జయసుధ, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడు తీగల అశోక్ కుమార్ పేర్కొన్నారు.నల్లగొండ జిల్లాకు చెందిన భారత చైతన్య యువజన పార్టీ తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న సంబంధాలు,పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఈ పదవిని కేటాయించాడం తొ సంతోషం వ్యక్తం చేశారు.పీఏసీ సభ్యుడిగా తనను నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రయాదవ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ విధానాలను ప్రజలకు వివరిస్తూ, వారిని చైతన్యవంతులను చేస్తానని ఆయన తెలిపారు.

## గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ కార్పొరేట్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే పదవ డివిజన్‌ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నందికొండ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్లో బిఆర్ఎస్ బలపరిచిన నందికొండ శ్రీనివాస్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను ఇక మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలుగా డివిజన్‌ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోన హనుమంతరావు,జూపల్లిసైదులు,పోలేపల్లి శంకర్,అనంత నాగ రాజు, రామేశ్వరి,అయిత రాజు మంగమ్మ, నందికొండ సైదులు, బొడ్డు శ్రీనివాసు,జ్యోతి,శోభ,కళ్యాణి,రాణి తదితరులు.

## షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్ :** మండలంలోని చింతలపాలెం గ్రామంలో శనివారం అర్ధరాత్రి షాట్ సర్క్యూట్ తో ఇంట్లో మంటలు అంటుకుని టీవీ,కూలర్ గృహప్రకర వస్తువుల తోపాటు నగదు రూ.18వేలు మంటలలో ఖాళీ పోయినాయి. ఇంటి యజమాని చింతల నాగరాజు ప్రత్యక్షంగా ఇచ్చిన సమాచారం గతంలో నాలుగు ఐదు నెలల క్రితం తను మీటరు పొందాను.విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా మీటరుకు వైరు కనెక్షన్స్ ఇవ్వలేదు.అంతేకాకుండా ఖాళీగా ఉన్న మీటర్ మీద మినిమం బిల్లు అని ప్రతినెల బిల్లు కొట్టి చెల్లించి కొనేవారు. ప్రస్తుతం తమకు ఇంట్లో ఉన్న బట్టలు,డబ్బులు ఇతర గృహప్రకర వస్తువులు అన్ని కాలిపోయాయని అన్నారు,అదికాక ఇన్సిడెంట్ జరిగిన తర్వాత విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి విషయం చెప్పినా వినలేదని తెలియజేశారు. విద్యుత్ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉచిత వాటర్ బాటిల్స్ పంపిణీ




**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని సరంపేట గ్రామంలో శ్రీ స్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ నక్క లక్ష్మ(ఎస్ఎన్ఎల్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ నిర్వాహకులు నక్క రమేష్,నక్క శంకర్, నక్క వెంకటేష్ జాతరకు వచ్చిన భక్తులకు తాగునీరుకు ఇబ్బంది కాకుండా ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సరంపేట గ్రామ సర్పంచ్ నక్క రాములమ్మ రవి,రాంరెడ్డి పల్లి సర్పంచ్ లపంగి నరసింహ,మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,యరగండ్లపల్లి సర్పంచ్ సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై సిట్ విచారణను నిరసిస్తూ బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ట్రైకార్ మాజీ చైర్మన్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు హాజరు కావాలని ఆదేశించడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సాగర్ రోడ్డుపై నిరసన ర్యాలీ చేపట్టి రాస్తారోకో చేశారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, చిట్టిబాబునాయక్, నాగార్జునచారి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ఎత్తివేయాలని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ అన్నారు. సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నోటీస్ ఇవ్వడాన్ని నిరసిస్తూ తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో సిఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కర్ణాకర్, నాయకులు కంచర్ల కుశలవరెడ్డి, పంజాల యాదగిరి, గుండగాని వీరయ్య, పాల్వాయి అంబేద్కర్, గోల్కొండ ఆశాలు, అంజయ్య, దేవదాస్ పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కెసిఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్‌ఎస్ శ్రేణులు నిరసనలు ఆదివారం చేపట్టాలని కెసిఆర్ పిలుపునివ్వడంలో భాగంగా టిఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అబ్దుల్ నబీ, సర్పంచులు అద్దంకి సైదేశ్వరరావు, లింగస్వామి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబోమ్మను బిఆర్‌ఎస్ హుజూర్‌నగర్ మున్సిపాలిటి ఎన్నికల ఇన్‌ఛార్జ్ కంచర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి :** సిట్ అధికారులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలని కోరుతూ మండల కేంద్రంలో ఆదివారం జనగాం సూర్యాపేట జాతీయ రహదారి 369పై బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, తాడూరి రామకోటి, మన్నె సింహాద్రి, పొట్టెపాక సైదులు, శేఖర్ రెడ్డి, చిర్రబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నోటీసులు జారీ చేయడం నిరసిస్తూ ఆదివారం ప్రధాన రహదారులపై వందలాదిమంది బిఆర్‌ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నల్ల జెండాలతో జై తెలంగాణ జై కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు, నడిగూడెం, మునగాల, మోతె, కోదాడ, అనంతగిరి మండల కేంద్రాలలో టిఆర్‌ఎస్ శ్రేణులు నల్ల జెండాలతో నిరసన తెలిపారు.

**ప్రజాపక్షం/నాంపల్లి:** నిరసన తెలుపుతున్న బిఆర్‌ఎస్ నాయకులను నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్,నాంపల్లి సంజీవ,బెల్ది సత్తయ్య,సపావత్ సర్దార్ నాయక్, గౌరీ కిరణ్,కామిశెట్టి పాండు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మాజీ సిఎం కెసిఆర్‌కు సిట్ విచారణ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేస్తూ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు రోడ్డుపై సీఎం ప్లెక్సీ ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలవడంపై బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, వివిధ గ్రామాల సర్పంచులు కూనూరు సాయికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ తుర్కపల్లి మండలకేంద్రంలోని చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, సర్పంచులు సీత రాజు, సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ మర్రిగూడ మండల ఖుదబక్షపల్లిలో బిఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి.ప్రభుత్వ తీరును ఎండగడుతూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బిఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గుడిబండ గ్రామంలో ఆ పార్టీ శ్రేణులు నల్ల జెండాలతో నిరసన తెలిపారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం :** బిఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం బిఆర్‌ఎస్ నేతలు మండల కేంద్రంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోల్నేడి శ్రీనివాసరావు, షేక్ మైబల్లి, రామ ప్రభాకర్, గోపిరెడ్డి శివారెడ్డి, గుజ్జుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై పెట్టిన ఫోన్ టాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని నంది నగర్‌లో ఇంటికి విచారణకు రావాలని ఆదేశించడంపై నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నాగార్జునసాగార్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని మాజీ ఎమ్మెల్యే పైళ్ల



శేఖర్‌రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులిచ్చి విచారణకు పిలువడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రిన్స్ చౌరస్తా వద్ద వరంగల్ హైదరాబాద్ రహదారి పై ధర్నా, నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాన్ని దగ్గదం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్, రద్వ శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ :** బిఆర్‌ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.

**ప్రజాపక్షం/నకిరేకల్:** మాజీ సిఎం కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడం అప్రజాస్వామికమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.ఆదివారం కెసిఆర్‌ను నకిరేకల్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కొప్పుల ప్రదీప్ రెడ్డి,రాచకొండ శ్రీనివాస్ గౌడ్,ప్రగాడపు నవీన్ రావు,సోమ యాదగిరిపాల్గొన్నారు.


చండూరు


నల్లగొండ టౌన్


నకిరేకల్


హాలియా


మాడుగులపల్లి

# పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి నర్సింహ్మారెడ్డి

**పుల్లెంలలో మూడవ వర్ధంతి**

**నర్సింహ్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ నాయకులు**



ప్రజాపక్షం/చండూరు: పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి, అమరజీవి మందడి నర్సింహ్మారెడ్డి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, చండూరు ఎఎంసి డైరెక్టర్ నల్లరాజు రామలింగయ్య అన్నారు. మందడి నర్సింహ్మారెడ్డి మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 ఆదివారం రోజున పుల్లెంల గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లరాజు రామలింగయ్య , సిపిఐ మండల కార్యదర్శి నల్లరాజు సతీష్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి పుల్లెంల చౌరస్తాలో ఉన్న మందడి నర్సింహ్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పేద ప్రజలతో ఉంటూ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ రెండు సార్లు పుల్లెంల ఎంపిటిసిగా గెలుపొంది రెండు సార్లు మండల వైస్ ఎంపిపిగా చండూరు మండల ప్రజలకు సేవలందించారన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు , పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇప్పించడం, ప్రజా సమస్యలే తమ సమస్యలుగా భావించి వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి అమరజీవి మందడి నర్సింహ్మారెడ్డి అన్నారు. ఎప్పుడు చండూరు మండల ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పట్ల పోరాటాలు నిర్వహిస్తూ చివరి శ్వాస వరకు ఆదర్శంగా జీవించిన కమ్యూనిస్టు నాయకుడు నర్సింహ్మారెడ్డి అని అన్నారు. మందడి నర్సింహ్మారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్లరాజు సతీష్ కుమార్ , సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు , పుల్లెంల ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య, బరిగెల వెంకటేశ్ , దోట వెంకన్న , బండమీది వెంకన్న, గంట రమేష్, ఇరిగి సంజీవ,జెల్ల శ్రీను, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి శివర్ల లింగస్వామి, పుల్లెంల సర్పంచ్ ముక్కాముల వెంకన్న , ఎండి కరీం, బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ పాలకూరి సత్తయ్య , మందడి వెంకట్‌రెడ్డి, బొడ్డు సైదులు, గద్దం నవీన్ , ఇరిగి ప్రవీణ్ , కొండపల్లి వెంకన్న, సైదులు ,యాదయ్య పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ప్రజా పక్షం/హాలియా: అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో కొలువైన శ్రీఅలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. సోమవారం నాడు తిరుకల్యాణంతో కళ్యాణ్ ఉత్సవాలు మరింత పెద్ద ఎత్తున జరగనున్నాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలకు పలు గ్రామాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివస్తుంటారు.ఈప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పురాతమైనది కావడంతో దీనికి విశిష్ట ప్రాధాన్యత నెలకొని ఉంది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు. పది రోజులపాటు నిర్వహించే ఈబ్రహ్మోత్సవాలకు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదానాలు,ఇతరత్రా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.నేడు సోమవారం స్వామివారి తిరు కళ్యాణం నిర్వహించనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కళ్యాణానికి భక్తులు భారీగా తరలి రానున్న నేపథ్యంలో ఇక్కడ బత్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డికి సన్మానం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇటీవల ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన విద్యాభారతి స్కూల్ కరస్పాండెంట్ గాదె రవీందర్‌రెడ్డిని ఆదివారం చైతన్యనగర్‌లోని ఆదిత్య హైస్కూల్‌లో ట్రస్మా ఫేజ్1 ఆధ్వర్యంలో శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ ట్రస్మాలోని స్కూల్ యాజమాన్యాలకు, సిబ్బందికి ఏ సమయంలోనైనా తోడ్పాటు అందిస్తామని, ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్మా నాయకులు రామ్మోహన్, అమరేందర్‌రెడ్డి, కెకె.జయరాజన్, సోమయ్య, రాజు, రవికుమార్, శ్యామ్, ప్రవీణ్, అనిత, శ్రీనయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్‌నగర్‌లో దద్దరిల్లిన సిపిఐ ప్రచార హోరు

**- గడగడపకు వెళ్లి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరిన అభ్యర్థి దండి రంగారావు**





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీ, 28వ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్‌లో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రచార హోరు దద్దరిల్లింది. ఎర్రజెండాల రెపరెపలన డుమ, డప్పు శబ్దాలు, జై సిపిఐ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది.ఈ సందర్భంగా సిపిఐ అభ్యర్థి దండి రంగారావు గడగడపకు వెళ్లి ఓటర్లను కంకికొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఓటు కోసం ఈరోజు మీ ముందుకు వచ్చిన వ్యక్తిని కాదని, నిత్యం మీ మధ్యలో ఉన్నన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీగా సర్వీస్ అందిస్తూ ప్రజల తలలో నాలుకగా సేవలు అందించినట్టు తెలిపారు. ముస్ముందు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించడంతో పాటు ప్రజల కష్టసుఖాల్లో ఉంటానని నిండుమనసుతో నా అభ్యర్థిత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారం సొంత ప్రజల దీవెనలు, పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు, చిన్నారుల సాక్షిగా ఉత్సాహభరితంగా సాగింది.

# 13, 14 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మర్రిగూడ డివిజన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని నలగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వడివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి,14వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బొజ్జ శంకర్ ను గెలిపించాలని కోరుతూ మర్రిగూడలో కార్పొరేటర్ అభ్యర్థులు,పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న గుమ్ముల నాగిరెడ్డి,సుంకర బోయిన పెద్దులు,మర్రి సత్తయ్య,సుంకరబోయిన మధు,మందడి దామోదర్ రెడ్డి, ఊట్కూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# సామాన్యులను విస్మరించిన కేంద్ర బడ్జెట్

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులను పూర్తిగా విస్మరించారని సంపన్న వర్గాలను ప్రోత్సహించేలా ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్‌లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్‌తో మరోసారి రుజువైందన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించి బడ్జెట్‌లో ప్రస్తావించ లేదన్నారు. అంకెల గారెడీ తప్ప వాస్తవానికి దూరంగా బడ్జెట్ ఉందన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబి జి రామ్ జి పేరుతో నిధులు కేటాయించిన రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పడం దుర్మార్గమన్నారు. బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలను విస్మరించారన్నారు. దేశంలో ఎక్కువ మంది ప్రజలు ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించి సరైన కేటాయింపులు జరపలేదన్నారు. అంకెల్లో బడ్జెట్‌ను రూ. 53 లక్షల కోట్లు చూపారు తప్ప ఆదాయ మార్గాలను చూపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కార్మిక వర్గాన్ని కూడా ప్రభుత్వం బడ్జెట్‌లో విస్మరించిందన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం మరోసారి వివక్ష ప్రదర్శించిందని బడ్జెట్‌లో సరైన రీతిలో కేటాయింపులు జరపలేదన్నారు. ఈ బడ్జెట్‌తో సామాన్య ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రచారం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 32 వ డివిజన్ రాక్ హిల్స్ కాలనీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,మాజీ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి,అయ్యప్ప సైదులు గౌడ్,అలుగుబెల్లి కిరణ్,బోనగిరి శివప్రసాద్,రఫీ, అంజయ్య,బుర్రి నరేందర్ రెడ్డి,అంజయ్య,జూలకంటి స్వాతి,వంగాల సుమతి,బీరం స్వాతి,ఆశా పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌తో ఖమ్మం జిల్లాకు నిష్ప్రయోజనం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కేంద్ర బడ్జెట్‌తో ఖమ్మం జిల్లాకు ఎటువంటి ప్రయోజనం లేదని ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్లను పట్టించుకోలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ లక్ష్యంతో రూ.53.5 లక్షల కోట్లతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేకమని కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా ఉందన్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఎటువంటి కేటాయింపులు లేవని, బయ్యారం ఉక్కు పరిశ్రమ, జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ, నవోదయ పాఠశాలలు వంటి అంశాలను విస్మరించారన్నారు. వ్యవసాయ రంగానికి నిధులు కొంత పెంచినా ఎరువుల సబ్సిడీలో కోత విధించడం రైతులపై భారం మోపుతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధులు తగ్గించారన్నారు. సామాన్యుల అవసరాలను పక్కన పెట్టి బడా కార్పొరేట్ సంస్థల అవసరాల కోసమే బడ్జెట్‌ను రూపొందించారన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే చర్యలు బడ్జెట్‌లో కనిపించలేదన్నారు. సామాన్య ప్రజల కష్టాలను పట్టించుకోలేదని సంక్షేమ కోతలు విధించారన్నారు. ఆహార భద్రత, ఆరోగ్యం, విద్య, గృహ నిర్మాణం వంటి కీలక రంగాలకు కేటాయింపులు తగ్గించారని ఆయన ఆరోపించారు. పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించడానికి ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదన్నారు.